





# కనిపించకుండా పోయిన క్రేజీ బ్యూటీస్

**చిత్ర పరిశ్రమ ఎవరిని ఎప్పుడు ఏ స్థాయిలో ఉంచుతుందో ఎవ్వరూ చెప్పలేరు. కొంత మంది వరసగా సినిమాలు చేస్తూ మంచి స్థాయిలో ఉంటే, మరికొంత మంది కొన్ని రోజుల పాటు ఇండస్ట్రీని ఏలి, చివరకు మాములుగా మిగిలిపోతారు. అయితే అలాగే ఒకప్పుడు ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసిన ముద్దుగుమ్మలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమకు దూరమయ్యారు. ఇంతకీ ఆ బ్యూటీస్ ఎవరు అనుకుంటున్నారా?**

**ఇలియానా :** పోకిరి సినిమాతో టాలీవుడ్‌నే షేక్ చేసిన చిన్నది ఇలియానా. గోవా బ్యూటీ తన నడుముతో మొత్తం తెలుగు ప్రేక్షకులనే కట్టిపడేసింది. అందం , అభినయంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దేవదాసు సినిమాతో ఎంట్రీ ఇచ్చి, పోకిరి, నేను నా రాక్షిసి,శక్తి,ఆట, ఇంకా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది, కానీ అనుకోకుండా ఈ అమ్మడు టాలీవుడ్‌కు దూరమైంది.

**సిమ్రాన్ :** అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం,అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది 2000 సంవత్సరం టాలీవుడ్‌ను ఓ ఊపు ఊపేసిందనే చెప్పాలి. కలిసుందాం రా అనే సినిమాలో నటించి ఇండస్ట్రీ హిట్ అందుకుంది. ఆ తర్వాత చాలా సినిమాల్లో నటిచి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కానీ ఇప్పుడు ఈ బ్యూటీ తన అభిమానులకు దూరమైంది.

**సోనాలి బింద్రే :** మెగాస్టార్ చిరంజీవి సరసన ఇంద్ర సినిమాలో నటించి, ఇంస్ట్రీ హిట్ అందుకున్న ముద్దుగుమ్మ సోనాలి బింద్రే. ఈ అమ్మడు ఈ సినిమా తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా మురారి మూవీ కూడా ఈ అమ్మడుకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ చిన్నది ఇండస్ట్రీకి దూరమైంది.

**అనుష్క శెట్టి :** ఎన్నో సినిమాల్లో నటించి, తన నటతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ అనుష్క శెట్టి, బ్యూటీ ఒకప్పుడు టాలీవుడ్‌లో తన హవా కొనసాగించింది. తర్వాత అనూహ్యంగా సినిమాలకు దూరమైంది. ఈ మధ్యకాలంలో ఘాటీతో పలకరించినప్పటికీ అది ఆశించిన స్థాయిలో విజయం అందుకోలేదు. దీంతో ఈ బ్యూటీ టాలీవుడ్‌కు పూర్తిగా దూరమైనట్లు టాక్.

**భూమిక :** సింహాద్రి సినిమాతో ఇండస్ట్రీ అందుకున్న ముద్దుగుమ్మ భూమిక గురించి ఎంత చెప్పినా తక్కువే. నా ఆటో గ్రాఫ్, వాసు, ఒక్కడు, జై చిరంజీవ, ఖుషీ, మిస్సమ్మ వంటి చాలా సినిమాల్లో నటిచి, మంచి హిట్స్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఇంస్ట్రీకి దూరమైంది.

## ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేస్తారు: రవితేజ



''భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాన్ని చాలా అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్‌తో తీశారు కిషోర్. ఈ సినిమా పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. ఈ నెల 13న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' థియేటర్స్‌లో కలుద్దాం. మీరు అందరూ విపరీతంగా ఎంజాయ్ చేస్తారు''అని హీరో రవితేజ చెప్పారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ–''సుధాకర్ చెరుకూరి ఎక్కువ మాట్లాడరు. కానీ, సినిమాని చాలా ఫ్యాషన్‌తో చేశారు. అనిల్ రావిపూడి, హరీష్ శంకర్, బాబీ, కిషోర్.. వీరి డైరెక్షన్లో ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాను. నెక్ట్స్ శివ నిర్వాణతో చేస్తున్నాను. మా ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్, నేను కలిసి 13 సినిమాలు చేశాం. మా సినిమాలన్నీ దాదాపు హిట్ అయ్యాయి. ఈ సినిమాలో మా హీరోస్ చాలా అందంగా కనిపిస్తారు. నన్ను కూడా చాలా అందంగా చూపించాడు కెమెరామేన్ ప్రసాద్ మూరెళ్ల. తనతో తొమ్మిది సినిమాలు చేశాను. డింపుల్, ఆషిక, సునీల్, సత్య, కిషోర్, మురళీధర్, గెటప్ శీను అద్భుతంగా చేశారు. భీమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు''అని తెలిపారు. కిషోర్ తిరుమల మాట్లాడుతూ–''ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేశాను. మా చిత్రం అందరికీ నచ్చుతుంది'' అని పేర్కొన్నారు. ''జనవరి 13న మా బీఎమ్‌డబ్ల్యూ(భర్త మహాశయులకు విజ్ఞప్తి) రైడ్‌కి వెళ్లండి.. అదిరతుంది'' అని సుధాకర్ చెరుకూరి తెలిపారు. ''నాకు డైరెక్టర్‌గా జన్మ, పునర్జన్మ ఇచ్చింది రవితేజగారే. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' బ్లాక్ బస్టర్ అవుతుంది'' అని డైరెక్టర్ హరీష్ శంకర్ చెప్పారు. ''త్వరలోనే రవితేజగారితో సినిమా చేస్తాను'' అన్నారు డైరెక్టర్ బాబీ. ''ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని డైరెక్టర్ శివ నిర్వాణ పేర్కొన్నారు. ''ఈ మూవీతో కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొడుతున్నారు'' అన్నారు డైరెక్టర్ పవన్.

## విషయం చెప్పిన అనన్య



తెలుగు ముద్దుగుమ్మ అనన్య నాగళ్ల వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మారిన ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తుంది. మల్లేశం సినిమా తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన వకీల్ సాబ్ సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ అమ్మడు నటించిన సినిమాలు వరుసగా విడుదలవుతున్నప్పటికీ అవి హిట్ టాక్ తెచ్చుకోలేకపోతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనన్య ఆసక్తికర కామెంట్స్ చేసింది. అనన్య ముంబై నుండి వచ్చిన వారికి అవకాశాలు త్వరగా లభిస్తాయని అన్నారు. అయితే, తెలుగు అమ్మాయిలకు ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందని ఆమె గట్టిగా నమ్ముతున్నట్టు తెలిపింది. తెలుగు అమ్మాయిలం లాస్ట్ ఐదు, ఆరు సంవత్సరాల నుంచే వస్తున్నాము. మరో ఐదు సంవత్సరాల తర్వాత చూసుకున్నా మేము ఇక్కడే ఉంటాము అని ఆమె అన్నారు. మొదట్లో తానూ ముంబై నుండి వచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు వస్తాయనుకున్నానని, కానీ గత రెండు సంవత్సరాలుగా తన తన ఆలోచన మారింది అని అనన్య తెలిపింది. వారికి ఎక్కువ అవకాశాలు వచ్చినా, తెలుగు నటీమణులకు కెరీర్‌లో నిలదొక్కుకునే అవకాశం ఎక్కువ ఉంటుందని అనన్య తెలిపింది. అలాగే మల్లేశం, ప్లే బ్యాక్, వకీల్ సాబ్ వంటి సినిమాలలో సాంప్రదాయక పాత్రలలో కనిపించిన అనన్య, తన లుక్ ను మార్చుకోవడం గురించి మాట్లాడుతూ.. మొదట్లో ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫ్యాషనబుల్ ఫోటోలు ఉన్నప్పటికీ, ఈ మూడు సినిమాల తర్వాత ప్రజలు తనను కేవలం సాంప్రదాయక నటిగానే చూశారని తెలిపింది. శాకుంతలం చిత్రం షూటింగ్ సమయంలో గ్లామరస్ ఫోటోషూట్స్ చేయడం వల్ల తనలో బీడియం పోయిందని తెలిపింది.. నటులు 360 డిగ్రీలలో అన్నింటినీ అన్వేషించాలని తెలిపింది. అందుకే సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తున్నా అని తెలిపింది. అలాగే ఇటీవల సైమా అవార్డ్స లో ఆమె గ్లామరస్ లుక్ గురించి మాట్లాడుతూ.. పబ్లిక్ ఈవెంట్ లో అంత గ్లామరస్ గా కనిపించడం తనకు అదే మొదటిసారి అని అనన్య తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## నాతో నేను పోటీ పడుతుంటాను : సంయుక్త



''బింబిసార, సార్, విరూపాక్ష, డెవిల్: ది సీక్రెట్ ఏంజెట్, అఖండ 2'.. ఇలా నా కెరీర్‌లో నటిగా నేను ఎప్పటికప్పుడు వైవిధ్యమైన పాత్రలే చేస్తున్నాను. భవిష్యత్‌లో బయోపిక్ సినిమాల్లో నటించాలని ఉంది. ఇటీవల హిందీలో 'హక్' (యామీ గౌతమ్ నటించారు) అనే సినిమా చూశాను. కొన్ని సన్నివేశాలకు భావోద్వేగానికి గురై ఏడ్చాను. ఈ తరహా పాత్రలూ చేయాలని ఉంది'' అని చెప్పారు హీరోయిన్స్ సంయుక్త. శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందిన సినిమా 'నారీ నారీ నడుమ మురారి'. సంయుక్త, సాక్షీ వైద్య హీరోయిన్లుగా నటించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న సాయంత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా సంయుక్త విలేకరులతో మాట్లాడుతూ–''ఈ చిత్రంలో దియా అనే పాత్రలో నటించాను. తోటియాక్టర్స్‌తో పోలిక పెట్టుకోను. ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరచుకోవడానికి నాతో నేను పోటీ పడుతుంటాను. శర్వాగారి నుంచి మంచి కామిక్ టైమ్‌ను నేర్చుకున్నాను. సాక్షితో మంచి అనుబంధం ఏర్పడింది. రామ్‌గారు క్లారిటీ ఉన్న డైరెక్టర్. అనిల్‌గారు ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్. పూరి జగన్నాథ్–విజయ్ సేతుపతిగార్ల సినిమాలో నటించాను. నేను మెయిన్స్ లీడ్‌లో 'ది బ్లాక్‌గోల్డ్' మూవీ చేస్తున్నాను'' అని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com